


తెలుగు దినపత్రిక

# వార్త నిర్భయం

సామాన్యుని చేతిలో సామాజిక అస్త్రం!

www.vaarhtanirbhayam.com

ఎడిటర్ కాడేపాగు అశోక్

ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ



తెలంగాణ - ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 01 సంచిక : 91 చీఫ్ ఎడిటర్: కాడేపాగు అశోక్ పేజీలు : 04, వెల రూ. 4రూ/ గురువారం- 26 - ఫిబ్రవరి - 2026

Published From Kurnool : Circulated at 'Kurnool Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram,

## భారతీయ రైల్వేలో సరికొత్త అధ్యాయం..



- భారతీయ రైల్వేలో పార్సిల్ యాప్‌తో సరికొత్త అధ్యాయానికి దక్షిణ మధ్య రైల్వే శ్రీకారం చుట్టింది.
- రైల్వే వినియోగదారులకు సరికొత్త సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకువచ్చింది.

హైదరాబాద్, ఫిబ్రవరి 25 : భారతీయ రైల్వేలో పార్సిల్ యాప్‌తో సరికొత్త అధ్యాయానికి

## 'పాత నేతలు శాశ్వతంగా ఉండలేరు

# కొత్త తరాన్ని ఆహ్వానించాల్సిందే'

- కర్ణాటక ఉపముఖ్యమంత్రి కీలక వ్యాఖ్యలు
- కొత్త ఎమ్మెల్యేల డిమాండ్‌కు పూర్తి మద్దతు



ఢిల్లి : కర్ణాటక మంత్రివర్గంలోకి కొత్త రక్తానికి అవకాశం కల్పించాలని ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ స్పష్టం చేశారు. పాత తరం నాయకులు ఎప్పటికీ కొనసాగలేరని, పార్టీ భవిష్యత్తు కోసం తాజా ఆలోచనలు అవసరమని పేర్కొన్నారు. మంగళవారం మీడియా సమావేశంలో పాల్గొన్న శివకుమార్ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. తొలిసారి ఎన్నికైన ఎమ్మెల్యేలకు కేబినేట్ లో స్థానం కల్పించాలన్న డిమాండ్‌కు మద్దతు తెలిపారు. తన కేబినేట్ సహచరుడు హెచ్ సీ మహాదేవప్ప చేసిన దళిత ముఖ్యమంత్రి వ్యాఖ్యలపై స్పందిస్తూ, రాష్ట్రంలో నాయకత్వ మార్పు గురించి తనకు ఎలాంటి సమాచారం లేదని శివకుమార్ తెలిపారు. మహాదేవప్ప చేసిన వ్యాఖ్యలను వినినట్లు చెప్పారు. ఆయన హైకమాండ్‌కు దగ్గరగా ఉంటారని, మార్పునకు సంబంధించి మంత్రి మహాదేవప్ప వద్ద సమాచారం ఉండి ఉంటుందని తెలిపారు. అందుకే దళిత నాయకుడు ముఖ్యమంత్రి కావాలని వ్యాఖ్యలు చేసి ఉంటారని అన్నారు. కానీ తన దగ్గర మాత్రం ఎలాంటి సమాచారం లేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడిగా మంత్రుల వ్యాఖ్యలపై నిశ్శబ్దంగా ఉన్నారన్న విమర్శలపై శివకుమార్ స్పందించారు. మంత్రులు, ఎమ్మెల్యేలను నియంత్రించాల్సింది ముఖ్యమంత్రే అని తెలిపారు. పార్టీకి సంబంధించిన విషయాలను తాను ఎప్పటికప్పుడు అధిష్ఠానంతో చర్చిస్తూ వస్తున్నానని తెలిపారు.

మిగతా..2లో

## ఇజ్రాయెల్ పర్యటనకు బయలుదేరిన మోదీ

## ప్రధాని పిరికితనం ప్రదర్శిస్తున్నారని కాంగ్రెస్ ఎద్దేవా

- రెండు రోజుల ఇజ్రాయెల్ పర్యటనకు బయలుదేరిన మోదీ
- నెతన్యాహుతో చర్చల కోసం ఎదురుచూస్తున్నాన్న భారత ప్రధాని-మోదీపై కాంగ్రెస్ విమర్శలు




ఢిల్లి : భారత్, ఇజ్రాయెల్‌లు బలమైన, బహుముఖ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని పంచుకుంటున్నాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో చర్చల కోసం తాను ఎదురు చూస్తున్నానని తెలిపారు. బుధవారం నుంచి రెండు రోజులపాటు భారత ప్రధాని మోదీ ఇజ్రాయెల్‌లో పర్యటించనున్నారు. ఈ పర్యటనకు ముందు మోదీ ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు.

### నెతన్యాహు ఆహ్వానం మేరకు ఇజ్రాయెల్ పర్యటన : మోదీ

తన పర్యటన భారత్, ఇజ్రాయెల్ మధ్య ఉన్న శాశ్వత బంధాలను మరింత బలోపేతం చేస్తుందని మోదీ అభిప్రాయపడ్డారు. వ్యూహాత్మక భాగస్వామ్యం కోసం కొత్త లక్ష్యాలను నిర్దేశిస్తుందని పేర్కొన్నారు. మిగతా..2లో

## హైదరాబాద్‌లో చిరుజల్లులు

## రాష్ట్రంలో ఉరుములు, మెరుపులతో వర్షం పడే అవకాశం



- భాగ్యనగరంలో ఒక్కసారిగా మారిన వాతావరణం
- హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో చిరుజల్లులు
- ఇవాళ ఉత్తర, మధ్య తెలంగాణల్లో ఉరుములు, మెరుపులతో వర్షం పడే అవకాశం
- రాష్ట్రంలో అకాల వర్షాలపై అప్రమత్తమైన ప్రభుత్వం

హైదరాబాద్ : లో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఎండగా ఉంది. ఒంటి గంట తరువాత ఒక్కసారిగా ఆకాశం మేఘావృతమైంది. భాగ్యనగరంలో పలు ప్రాంతాల్లో చిరుజల్లులు కురుస్తున్నాయి.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో

# శంతను నారాయణ్ సమావేశం

- ఉద్యోగాలపై ఏఐ, నైపుణ్యాభివృద్ధి, కొత్త అవకాశాలపై చర్చ
- ప్రభుత్వపరంగా ఏం చేయాలనే అంశాలపై వారి మధ్య చర్చ
- రాష్ట్రాన్ని తయారీ కేంద్రంగా నిలబెట్టడానికి చర్యలు తీసుకోవాల్సి ఉందన్న సీఎం



హైదరాబాద్: అడోబ్ సీఈవో, తెలంగాణ రైజింగ్-2047 విజన్ బోర్డు సభ్యుడు శంతను నారాయణ్ హైదరాబాద్‌లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. ఉద్యోగాలపై ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ప్రభావం, నైపుణ్యాభివృద్ధి, తెలంగాణను తయారీ కేంద్రంగా మార్చడం, గ్లోబల్ ట్రెండ్స్, గ్రీన్ ఎనర్జీ, కొత్త అవకాశాలు వంటి అంశాలపై వారు చర్చించారు. ప్రభుత్వపరంగా ఏం చేయాలనే అంశాలపై కూడా వారి మధ్య చర్చ జరిగింది. కృత్రిమ మేధను సమర్థవంతంగా వినియోగించుకునే అంశంపై శంతను నారాయణ్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్చించారు. తెలంగాణను తయారీ కేంద్రంగా నిలబెట్టడానికి కీలక కంపెనీలను ఆకర్షించడానికి కొన్ని చర్యలు తీసుకోవాల్సి ఉందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు.

## చిన్నారి కుటుంబానికి న్యాయం చేయాలని కేటీఆర్ డిమాండ్

- సమాజం తలదించుకోవాల్సిన ఘటన జరిగిందన్న కేటీఆర్
- నిందితులను కాపాడే ప్రయత్నం సిగ్గుమాలిన చర్య అన్న కేటీఆర్



హైదరాబాద్: తెలంగాణలో హత్యా రాజకీయాలు జరుగుతున్నాయని, సమాజం తలదించుకోవాల్సిన ఘటన కుమ్మెర జాతరలో జరిగిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆందోళన వ్యక్తం

2లో

## తిరుమలలో కొనసాగుతున్న రద్దీ.. 25 కంపార్టుమెంట్లలో భక్తులు



- వివిధ ప్రాంతాల నుంచి తరలివస్తున్న భక్తులు
- టోకెన్లు లేని భక్తులకు దర్శనానికి 12 గంటల సమయం పడుతుందన్న అధికారులు
- రూ. 300 టికెట్ ఉన్న భక్తులకు 2 నుంచి 3 గంటల సమయం పడుతుందని వెల్లడి

అమరావతి : కలియుగ వైకుంఠం తిరుమల క్షేత్రంలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. ఏడుకొండల వాడిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుండి భక్తులు భారీగా తరలివస్తున్నారు. బుధవారం ఉదయానికి మిగతా..2లో

## సుప్రీంకోర్టులో మల్లారెడ్డికి దక్కని ఊరట



- మాజీ మంత్రి మల్లారెడ్డి పిటిషన్‌ను తోసిపుచ్చిన సుప్రీంకోర్టు
- హైకోర్టు ఆదేశాల్లో జోక్యం చేసుకోలేమని స్పష్టీకరణ
- సర్వే ప్రక్రియ పూర్తయినందున జోక్యానికి నిరాకరణ

హైదరాబాద్: సుప్రీంకోర్టులో తెలంగాణ మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత మల్లారెడ్డి, ఆయన కుమారుడు మహేందర్ రెడ్డి, అల్లుడు మర్రి రాజశేఖర్ రెడ్డిలకు చుక్కెదురైంది. జీడిమెట్ల భూ సర్వేకు సంబంధించి తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పులో జోక్యం చేసుకోవడానికి సుప్రీంకోర్టు అంగీకరించలేదు. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కుత్బుల్లాపూర్ మండలంలోని జీడిమెట్ల సర్వే నం. 82/1/ఈఈలో గల 0.33 గుంటల భూమికి హద్దులు నిర్ణయించాలని మిగతా..2లో

## దేవాలయాలు మన సంస్కృతికి ప్రతీకలు




- నందిపల్లి గ్రామంలోని ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న జగన్
- భక్తి మార్గం ద్వారా సమాజంలో శాంతి వెల్లివిరుస్తుందని వ్యాఖ్య
- ఆలయ కమిటీని అభినందించిన జగన్

## ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యం

# నిర్లక్ష్యం వహించొద్దు

## బాధితుల ఆరోగ్య పరిస్థితిపై సీఎం ఆరా



వివరాలు 2లో..

- శ్రీకాకుళం డయేరియా, రాజమహేంద్రవరం పాల ఘటనలపై సీఎం సమీక్ష
- ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని, నిర్లక్ష్యం వహించొద్దని ఆదేశం
- శ్రీకాకుళం ఘటనలో ప్రస్తుతానికి 76 మంది వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారని అధికారులు సీఎంకు వివరించారు.

అమరావతి : ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రీకాకుళం డయేరియా, రాజమహేంద్రవరం పాల ఘటనలపై సమీక్ష నిర్వహించారు. వైద్యారోగ్య శాఖ ఉన్నతాధికారులు, ఆయా జిల్లాల అధికారులతో మాట్లాడారు. శ్రీకాకుళం, రాజమహేంద్రవరం ఘటనల్లో వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న వారి ఆరోగ్య పరిస్థితిపై సీఎం ఆరా తీశారు. శ్రీకాకుళం జెమ్స్ ఆస్పత్రిలో సీరియస్ కండిషన్ లో ఉండి చికిత్స పొందుతున్న ఇద్దరి బాధితుల ఆరోగ్యం గురించి తెలుసుకున్నారు. ఒకరు వెంటిలేటర్ మీద చికిత్స పొందుతున్నారని, మరొకరికి డయాలసిస్ అందిస్తున్నామని అధికారులు చెప్పారు. వీరిద్దరి వైద్య చికిత్సపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సీఎం ఆదేశించారు.

## హెరిటేజ్ -వీఎస్ఆర్ ఏవియేషన్ కు సంబంధం లేదు

- అసెంబ్లీలోని తన ఛాంబర్ లో మీడియా ప్రతినిధులతో మంత్రి నారా లోకేశ్ చిట్‌చాట్
- బాబాయ్‌ను చంపి కత్తి మా చేతిలో పెట్టారని ఇప్పుడు వీఎస్ఆర్ ఏవియేషన్‌పై వైఎస్సార్సీపీ ఆరోపణలు కూడా అలాంటివేనని వెల్లడి



అమరావతి : బాబాయిని చంపేసి తమ చేతిలో కత్తి పెట్టినట్లే వీఎస్ ఆర్ ఏవియేషన్ విషయంలో వైఎస్సార్సీపీ చేస్తున్న ఆరోపణలు కూడా అలాంటివేనని మంత్రి నారా లోకేశ్ అన్నారు. అసెంబ్లీలోని తన ఛాంబర్ లో మీడియాతో చిట్ చాట్ చేసిన మంత్రి లోకేశ్ వైఎస్సార్సీపీ ఆరోపణలపై మాట్లాడారు. హెరిటేజ్ కు వీఎస్ఆర్ ఏవియేషన్ కు ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. హెరిటేజ్ ఫిన్ లీస్ అనేది 1996లో స్థాపించిన సంస్థ అని గుర్తుచేశారు. మిగతా..2లో

మొదటి పేజి తరువాయి

# దేవాలయాలు మన సంస్కృతికి ప్రతీకలు

అమరావతి : కడప జిల్లా వేంపల్లె మండలం నందిపల్లి గ్రామంలోని నందీశ్వర ఆలయంలో నిర్వహించిన విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో వైసీపీ అధినేత జగన్ పాల్గొన్నారు. శివ నామస్మరణతో మారుమోగుతున్న ఆలయ ప్రాంగణంలో జగన్ సంప్రదాయ దుస్తులు ధరించి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య జరిగిన హోమాలు, ప్రత్యేక అభిషేకాల్లో ఆయన భక్తిశ్రద్ధలతో పాలుపంచుకున్నారు. అనంతరం అర్చకులు ఆయనకు తీర్థప్రసాదాలు అందజేసి, వేదాశీర్వచనం గావించారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ... దేవాలయాలు మన భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని అన్నారు. "భక్తి మార్గం ద్వారానే సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం వెల్లివిరుస్తాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఆలయాల పునర్నిర్మాణం జరగడం వల్ల ఆధ్యాత్మిక చైతన్యం మరింత విస్తరిస్తుంది" అని ఆయన పేర్కొన్నారు. నందిపల్లిలో ఈ మహోత్సవాన్ని ఒక పండగలా నిర్వహించడం గ్రామ ప్రజల ఐక్యతకు నిదర్శనమని ఆయన ప్రశంసించారు. కుంభాభిషేక మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించిన ఆలయ కమిటీ ఛైర్మన్ మారం శ్రీకాంత్ రెడ్డిని, ఇతర సభ్యులను జగన్ ప్రత్యేకంగా అభినందించారు. నందీశ్వర స్వామివారి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో విరాజిల్లాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు, కార్యకర్తలతో పాటు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## చిన్నారి కుటుంబానికి న్యాయం చేయాలని కేటీఆర్ డిమాండ్

కుమ్మెర జాతరలో మృతి చెందిన చిన్నారి కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ కుమ్మెర గ్రామస్థులు ఈరోజు ధర్నా చేపట్టారు. ఈ ధర్నాకు మద్దతు తెలిపిన కేటీఆర్ మాట్లాడుతూ, ఈనాటికీ కులం పేరు మీద దాడులు దారుణమని అన్నారు. రెండేళ్ల చిన్నారికి కులం తెలుసా, మతం తెలుసా, పసిగుడ్డు ఏం అడిగిందని పొట్టన పెట్టుకున్నారని మండిపడ్డారు. ఈ ఘటనకు కారణమైన 8 మందిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. చిన్నారి ప్రాణాలు తీసిన వారికి ఎవరూ అండగా నిలువవద్దని అన్నారు. నిందితులను కాపాడేయత్నం సిగ్గుమాలిన చర్య అన్నారు. వారు ఏ పార్టీకి చెందిన వారైనా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి రూ.1 కోటి పరిహారం చెల్లించాలని కేటీఆర్ అన్నారు. ఆ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని అన్నారు.

# భారతీయ రైల్వేలో సరికొత్త అధ్యాయం..

దక్షిణ మధ్య రైల్వే శ్రీకారం చుట్టింది. రైల్వే వినియోగదారులకు సరికొత్త సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకువచ్చింది. 'రైల్ పార్సిల్ యాప్' పేరుతో లాజిస్టిక్ సర్వీస్‌ను దక్షిణ మధ్య రైల్వే ప్రారంభించింది. దక్షిణ మధ్య రైల్వే - హైదరాబాద్ రైల్వే డివిజన్ ఆధ్వర్యంలో రైల్ పార్సిల్ యాప్‌ని డెవలప్ చేసింది. సికింద్రాబాద్ రైల్వేలో దక్షిణ మధ్య రైల్వే జీఎం సంజయ్ కుమార్ శ్రీవాత్సవ రైల్ పార్సిల్ యాప్‌ని లాంచ్ చేశారు.

### సూపర్ సెంచరీ వెనుక మాస్టర్ మైండ్.. సీక్రెట్ బయటపెట్టిన హ్యార రోడ్లు.. తాగునీటికి నిధులివ్వండి మొదటగా 7 నగరాల్లో..

ఇంటి వద్దనే పార్సిల్ బుకింగ్, డెలివరీ సర్వీసులను అందించే లక్ష్యంతో 'రైల్ పార్సిల్ యాప్'ను దక్షిణ మధ్య రైల్వే అందుబాటులోకి తీసుకువచ్చింది. భారతీయ రైల్వేలో తొలిసారిగా ఈ పైలట్ ప్రాజెక్టును హైదరాబాద్ డివిజన్‌లో అమలు చేయడానికి దక్షిణ మధ్య రైల్వే సిద్ధమైంది. మొదటగా 7 నగరాల్లో 'రైల్ పార్సిల్ యాప్' సేవలను ప్రారంభించింది. హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం, గుంటూరు, రాజమండ్రి, బెంగళూరు, చెన్నైలలో ఈ సర్వీసులని అందుబాటులోకి తెచ్చింది. దక్షిణ మధ్య రైల్వే.. ఇతర మూడు లాజిస్టిక్ పార్టనర్స్‌తో కలిసి డోర్ టు, మిడిల్, మెయిన్ డెలివరీ సర్వీసులకి శ్రీకారం చుట్టింది.

### మీ ఇంటి వద్ద నుంచే ఈ యాప్ సేవలు..

ఈ సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే జీఎం సంజయ్ కుమార్ శ్రీవాత్సవ మాట్లాడారు. ప్రజలు నేరుగా మీ ఇంటి వద్ద నుంచే 'రైల్ పార్సిల్ యాప్' సేవలని వినియోగించుకోవచ్చని సూచించారు. ఈ యాప్‌తో అతి సులువుగా, వేగంగా పార్సిల్స్ సేవలని అందుబాటులోకి తీసుకొచ్చామని పేర్కొన్నారు. దీంతో పాటు దక్షిణ మధ్య రైల్వేలో ఫ్రైట్ లాజిస్టిక్స్ మార్కెట్‌పై అధ్యయనం చేయడానికి ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం)- బెంగళూరుతో అవగాహన ఒప్పందం చేసుకుందని వివరించారు.

### వన్‌స్టాప్ వేదికగా ఈ యాప్ ..

రైల్ పార్సిల్ యాప్.. ఫస్ట్ మైల్ (పికప్), మిడ్ మైల్ (రైల్వే ద్వారా రవాణా), లాస్ట్ మైల్ (డెలివరీ) సేవలను సమగ్ర డిజిటల్ ప్లాట్‌ఫాం ద్వారా అనుసంధానించేలా ఈ యాప్ సేవలు ఉంటాయని తెలిపారు. ఇది పార్సిల్ సేవలను సులభతరం చేస్తుందని తెలిపారు. వినియోగదారులు ఇంటి నుంచి పార్సిల్ సరుకులను బుకింగ్ చేయడానికి, ట్రాక్ చేయడానికి వన్‌స్టాప్ వేదికగా ఈ యాప్ ఉపయోగపడుతుందని వెల్లడించారు. పరిశ్రమ, వినియోగదారులు, వ్యాపారాలు, లాజిస్టిక్స్ భాగస్వాములను ఒకే డిజిటల్ పర్యావరణ వ్యవస్థ కిందకు తీసుకురావడానికి ఈ యాప్‌ని రూపొందించామని దక్షిణ మధ్య రైల్వే జీఎం సంజయ్ కుమార్ శ్రీవాత్సవ పేర్కొన్నారు

# తిరుమలలో కొనసాగుతున్న రద్దీ..
# 25 కంపార్టుమెంట్లలో భక్తులు

వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని 25 కంపార్టుమెంట్లలో భక్తులు వేచి ఉన్నారు. టోకెన్లు లేని భక్తులకు స్వామివారి దర్శనానికి 12 గంటల సమయం పడుతుందని టీటీడీ అధికారులు తెలిపారు. సర్వదర్శనం టోకెన్లు ఉన్నవారికి 3 నుంచి 5 గంటల సమయం పడుతుందని వెల్లడించారు. రూ. 300 ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లు ఉన్న భక్తులకు 2 నుంచి 3 గంటల సమయం పడుతుందని తెలిపారు. నిన్న మొత్తం 74,902 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. మొత్తం 22,869 మంది భక్తులు తలనీలాలను సమర్పించారు. హుండీ ద్వారా రూ. 4.05 కోట్ల ఆదాయం వచ్చింది.

# సుప్రీంకోర్టులో మల్లారెడ్డికి దక్కని ఊరట

కోరుతూ శేరి శ్రీనివాస్ రెడ్డి అనే వ్యక్తి తొలుత హైకోర్టును ఆశ్రయించారు. తన భూమికి వెళ్లే దారిని మూసివేశారని, ఈ విషయంలో తహసీల్దార్ జారీ చేసిన లేఖను కూడా ఆయన తన పిటిషన్‌లో సవాల్ చేశారు. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు సింగిల్ జడ్జి, 45 రోజుల్లోగా సర్వే పూర్తి చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈ తీర్పును మల్లారెడ్డి తదితరులు డివిజన్ బెంచ్‌లో సవాల్ చేయగా, సింగిల్ జడ్జి ఉత్తర్వులను ద్విసభ్య ధర్మాసనం సమర్థించింది. దీంతో వారు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై నిన్న జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ ఎన్.వి. అంజరియాలతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం విచారణ జరిపింది. సర్వే ప్రక్రియ ఇప్పటికే పూర్తయినందున, ఈ దశలో తాము జోక్యం చేసుకోలేమని స్పష్టం చేస్తూ పిటిషన్‌ను తోసిపుచ్చింది.

## నన్ను క్షమించండి..! ఎప్‌స్టీన్‌తో సంబంధాలపై బిల్‌గేట్స్




ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఎప్‌స్టీన్ సెక్స్ కుంభకోణానికి సంబంధించిన పత్రాల్లో తన పేరు ఉండడంపై మైక్రోసాఫ్ట్ సహవ్యవస్థాపకుడు బిల్‌గేట్స్ స్పందించారు. ఎప్‌స్టీన్‌తో సంబంధాలు ఉండడంపై ఫౌండేషన్ సిబ్బందికి క్షమాపణలు చెప్పినట్లు తాజాగా వెల్లడైంది. తాను చట్టవిరుద్ధంగా ఏ పని చేయలేదని పేర్కొన్నారు. అయితే, ఇద్దరు రష్యన్ మహిళలతో సంబంధాలు ఉన్నాయని అంగీకరించిన ఆయన.. ఎప్‌స్టీన్ నేరాల్లో మాత్రం భాగస్వామ్యం కాలేదని స్పష్టం చేసినట్లు సమాచారం. 'ది వాల్ స్ట్రీట్ జర్నల్' ఇంటర్వ్యూలో బిల్‌గేట్స్ ఈ అంశాలను పేర్కొన్నారు. ఎప్‌స్టీన్ పేర్కొన్నట్లు తనకు ఇద్దరు రష్యన్ మహిళలతో సంబంధాలు ఉన్న మాట వాస్తవమేనని టౌన్‌హాల్‌లో జరిగిన కార్యక్రమంలో గేట్స్ ఫౌండేషన్ సభ్యులతో బిల్‌గేట్స్ చెప్పారు. అయితే, వాళ్లు ఎప్‌స్టీన్ నేరాల్లో పాల్గొనలేదని స్పష్టం చేశారు. ఎప్‌స్టీన్‌తో భేటీ అనంతరం అతడి అసిస్టెంట్లు తనతో ఫొటోలు దిగారని, తాను వారిని ఎప్పుడూ కలవలేదని స్పష్టం చేశారు. అతడితో పలుమార్లు భేటీ కావడం, వీటికి గేట్స్ ఫౌండేషన్ సభ్యులను తీసుకురావడం చాలా పెద్ద తప్పేనని గేట్స్ విచారం వ్యక్తంచేశారు. తాను చేసిన తప్పిదానికి ఇందులో ఇరుక్కున్న వారికి క్షమాపణలు చెబుతున్నానని అన్నారు. ఓ మైనర్‌పై వేధింపులకు సంబంధించిన కేసులో 2011లో ఎప్‌స్టీన్ దోషిగా తేలిన మూడేళ్ల తర్వాత అతడితో భేటీ అయ్యానని బిల్‌గేట్స్ వెల్లడించారు. అతడి నేపథ్యాన్ని సరిగ్గా తనిఖీ చేసుకోలేదన్నారు. ఈ విషయంపై మిలిందా గేట్స్ (మాజీ భార్య) ఆందోళన వ్యక్తం చేసినప్పటికీ అతడితో పరిచయాన్ని కొనసాగించానని అన్నారు. అతడి విషయంలో మిలిందా ఎప్పుడూ సందేహాస్పదంగానే ఉండేదన్నారు. ఇదిలాఉంటే, ఎప్‌స్టీన్ ఫైల్స్ దర్యాప్తునకు సంబంధించి 30 లక్షల పేజీలను అమెరికా న్యాయశాఖ ఇటీవల విడుదల చేసిన సంగతి తెలిసిందే.

# ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యం - నిర్లక్ష్యం వహించొద్దు

మొదటి పేజి తరువాయి

క్షేత్ర స్థాయిలో ఇంకా ఏమైనా కేసులు నమోదవుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. శ్రీకాకుళం ఘటనలో ప్రస్తుతానికి 76 మంది వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారని అధికారులు సీఎంకు వివరించారు. ఇద్దరు మినహా అందరి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని తెలిపారు. పైప్ లైన్ ద్వారా నీటి సరఫరాను ఆపేశామని, ప్రత్యామ్నాయాల ద్వారా సురక్షితమైన తాగు నీటిని సరఫరా చేస్తున్నామని వెల్లడించారు. రాజమహేంద్రవరం పాల ఘటనలో బాధితులు నిరంతర వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారని అధికారులు తెలిపారు. పాల శాంపిళ్లను ఇప్పటికే ల్యాబ్ కు పంపామన్నారు. శాఖపరంగా దీనిపై ప్రత్యేక ఫోకస్ పెట్టామని అధికారులు వెల్లడించారు. ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని, నిర్లక్ష్యం వహించొద్దని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఇలాంటి ఘటనలు రిపీట్ కాకుండా వివిధ శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఇదిలావుంటే రాజమహేంద్రవరం ఘటనలో ఇప్పటివరకు ఆరుగురు మృతి చెందారు. ఇప్పటికే ప్రభుత్వం మృతుల



కుటుంబాలకు రూ.10 లక్షలు ఆర్థిక సాయం ప్రకటించింది. ఈ ఘటనలో పాలు సరఫరా చేసిన గణేష్ ను పోలీసులు అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరుపరచగా 14 రోజుల పాటు రిమాండ్ విధించినట్లు విచారణాధికారి, కొవ్వూరు డీఎస్పీ దేవకుమార్ తెలిపారు. శ్రీకాకుళంలో మూడు రోజుల్లో 76 అతిసారం కేసులు నమోదయ్యాయి. అతిసారం ప్రబలటంపై సీఎం చంద్రబాబు మంగళవారం కూడా రెండుసార్లు జిల్లా అధికారులతో సమీక్షించారు. వ్యాది ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. బాధితులకు నగరంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లో మెరుగైన చికిత్స అందిస్తున్నట్టు అధికారులు సీఎంకు వివరించారు. చికిత్స పొందుతున్న బాధితులను ఎమ్మెల్యే గొండు శంకర్ పరామర్శించారు. డయేరియాతో మృతి చెందిన సురేష్ కుటుంబానికి కూటమి ప్రభుత్వం తరుపున 10 లక్షల ఆర్థిక సహాయాన్ని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తో కలిసి ఎమ్మెల్యే అందజేశారు. అతిసారం ప్రబలడానికి తాగునీరు, కలుషితం కావడమే కారణమని అధికారులు అవమానిస్తున్నారు. ఇటీవల నగరంలోని కొన్ని వీధుల్లో రోడ్డు విస్తరణ పనులు చేపట్టారు. పైపులైన్లు పగటటంతో వాటిలోకి మురుగు నీరు చేరిందని భావిస్తున్నారు. ట్యాంకర్ల ద్వారా నీరు: శ్రీకాకుళంలో డయేరియా పరిస్థితిపై మంత్రి నారాయణ సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్, మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులతో ఎప్పటికప్పుడు మంత్రి వివరాలు అడిగి తెలుసుకుంటున్నారు. బాధితులకు మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డయేరియా ప్రబలిన ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా తాగునీరు సరఫరా చేయాలని ఆదేశాలు జారీ చేశారు. అదనపు సిబ్బందితో పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టాలని మంత్రి నారాయణ ఆదేశించారు.

# హైదరాబాద్‌లో చిరుజల్లులు రాష్ట్రంలో ఉరుములు, మెరుపులతో వర్షం పడే అవకాశం

మొదటి పేజి తరువాయి

ద్రోణి ప్రభావంతో ఇవాళ, రాష్ట్రంలో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఇవాళ ఉత్తర, మధ్య తెలంగాణల్లో ఉరుములు, మెరుపులతో వర్షం పడే అవకాశం ఉంది. రాగల 3 గంటల్లో హైదరాబాద్, భూపాలపల్లి, కామారెడ్డి, మహబూబ్‌నగర్, మేడ్చల్, ములుగు, రంగారెడ్డి, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలో వర్షం పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. రేపు తెలంగాణలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం : తెలంగాణలో ఓ వైపు మరోవైపు వర్షం కురుస్తూ భిన్న వాతావరణం నెలకొంది. తెలంగాణ రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఆకాశం మేఘావృతమై ఉండటంతో పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసింది. ద్రోణి, క్యూంబిలోనింబస్ మేఘాల ప్రభావంతో రాష్ట్రంలో వర్షాలు కురుస్తున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. ఇవాళ, రేపు తెలంగాణలో ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారి శ్రీనివాస్ రావు అన్నారు. ఫిబ్రవరి నెల శీతాకాలం నుంచి వేసవి కాలం మార్చి, ఏప్రిల్, మే నెల మారుతున్నప్పుడు ఉష్ణోగ్రతలు క్రమంగా చల్లటి వాతావరణం నుంచి ఉష్ణోగ్రత పెరగడం ప్రారంభమవుతాయని చెప్పారు. అదే విధంగా ఫిబ్రవరి రెండో వారంలో నుంచి మూడో వారానికి ఉష్ణోగ్రతలు పెరిగాయని, ఫిబ్రవరి నెల నుంచి ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతూ వస్తున్నాయని గుర్తు చేశారు. ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు పడ్డాయి : వివిధ ప్రాంతాల ఉష్ణోగ్రతల కారణంగా ద్రోణులు, ఉపరితల ఆవర్తనాలు, అల్పపీడనాలు ఏర్పడుతుంటాయని శ్రీనివాస్ రావు వెల్లడించారు. ఈ సందర్భంగా తేమ గాలులు భూమిలోకి వెళ్లినప్పుడు ఉష్ణోగ్రతలు ఎక్కడైతే ఎక్కువగా ఉండాయో ఆ ప్రాంతాల్లో మేఘావృతం ఏర్పడి ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు పడతుంటాయని పేర్కొన్నారు. ఈ జల్లులు కూడా మధ్యాహ్నం, సాయంత్రం మాత్రమే కురిసే అవకాశం ఉంటుందని, తెలంగాణలో రాష్ట్రంలో గత నాలుగు రోజులుగా ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు పడ్డాయని వివరించారు. "ఇవాళ, రేపు తెలంగాణలో ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుసే అవకాశం ఉంది. ఫిబ్రవరి నెల నుంచి ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతూ వస్తున్నాయి. తేమ గాలులు భూమిలోకి వెళ్లినప్పుడు ఉష్ణోగ్రతలు ఎక్కడైతే ఎక్కువగా ఉండాయో ఆ ప్రాంతాల్లో మేఘావృతం ఏర్పడి ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు పడతుంటాయి."- శ్రీనివాస్ రావు, వాతావరణ శాఖ అధికారి రైతులకు అవసరమైన సహాయ సహకారాలు అందించడానికి సిద్ధం : తెలంగాణలో అకాల వర్షాలపై రాష్ట్రం ప్రభుత్వం అప్రమత్తమైంది. అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాలు జారీ చేశారు. వ్యవసాయ మార్కెట్ కమిటీల్లో అకాల వర్షాల నుంచి రైతు పంటలకు సంరక్షణ కల్పించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. టార్పాలిన్లు, మౌలిక సదుపాయాలు కల్పించాలని



తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున రైతులకు అవసరమైన సహాయ సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉన్నామని హామీ ఇచ్చారు. అగ్ని ప్రమాదాలు ఉత్పన్నం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి : మార్కెట్ యార్డులకు తీసుకొచ్చిన పంట ఉత్పత్తులకు అక్కడే అందుబాటులో ఉన్న టార్పాలిన్ కవర్లు అందించామని తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ప్రస్తుతం వ్యవసాయ ఉత్పత్తుల రాకపోకలు అధికంగా కొనసాగుతున్నాయని, ఆకస్మిక వాతావరణ మార్పులు, అధిక తేమ, పురుగు సమస్యలు, అగ్ని ప్రమాదాలు ఉత్పన్నం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇతర అనుకోని పరిస్థితుల వల్ల మౌలిక సదుపాయాల పరంగా తాత్కాలిక నిల్వ కోసం తగినంత గోదాములు, కవర్డ్ ప్రదేశాలు అందుబాటులో ఉంచాలని అధికారులకు ఆదేశించారు.

# హెరిటేజ్ -వీఎస్ఆర్ ఏవియేషన్ కు సంబంధం లేదు

మొదటి పేజి తరువాయి

అనేక ఇతర సంస్థల మాదిరిగానే 2022లో వీఎస్ఆర్ ఏవియేషన్, హెరిటేజ్ ఫిన్ లీస్ వద్ద ఫైనాన్స్ తీసుకుందని లోకేశ్ వెల్లడించారు. ఆ రోజు తాము అధికారంలోకి వస్తామని, తమ ఎంపీ ఏవియేషన్ మంత్రి అవుతారని, అజిత్ పవార్ వీఎస్ఆర్ ఫ్లైట్ ఎక్కుతారని, అది యాక్సిడెంట్ కు గురి అవుతుందని కలగన్నామా అని లోకేశ్ ప్రశ్నించారు. తాము ఏమన్నా జ్యోతిష్యులమా అని నిలదీశారు. జగన్ చేసే ప్రతి నిరాధార ఆరోపణకి తాను ఎందుకు సమాధానం చెప్పాలని అన్నారు. క్లారిటీ ఇవ్వాల్సిన అవసరం ఉన్న ప్రతి ప్రశ్నకు ధీటైన సమాధానం చెబుతామని లోకేశ్ తేల్చిచెప్పారు. వీఎస్ఆర్ ఏవియేషన్ వ్యవహారంపై పూర్తి వివరాలు తమకు అందిస్తానని మీడియాతో అన్నారు. చిల్లర దొంగలను పట్టుకొని గజ దొంగలను వదిలేస్తున్నారా అని బొత్స చేసిన వ్యాఖ్యలపై జగన్ గజ దొంగ అని



బొత్స చెబుతున్నారా అని, జగన్ ను పట్టుకోమని బొత్స చెబుతున్నారంటూ లోకేశ్ కౌంటర్ ఇచ్చారు. మాపై 6కు పైగా కేసులు పెట్టారు: సిట్ విచారణలో తేలింది అంతా అదే కదా అని మంత్రి లోకేశ్ వ్యాఖ్యానించారు. తమ మీద 6కు పైగా ఫైబర్ నెట్, స్కిల్, ఇన్నర్ రింగ్ రోడ్, లిక్కర్, ఇసుక, అసైన్‌మెంట్ భూములపై కేసులు పెట్టారని దుయ్యబట్టారు. చార్జిషీట్ దాఖలు చేసేటప్పుడు కాంపిటెంట్ అథారిటీ నుంచి ఆమోదంపొందాలని, మంత్రులకు అయితే గవర్నర్, ఎమ్మెల్యేలు అయితే స్పీకర్ దగ్గర పర్మిషన్ తీసుకోవాలని లోకేశ్ తెలిపారు. గవర్నర్ కు ఆధారాలు ఎందుకు చూపలేదని నిలదీశారు. ఒక్క ఆధారమైన చూపారా వాళ్లు పెట్టినవన్నీ తప్పుడు కేసులని మంత్రి మండిపడ్డారు. ఎమ్మెల్యేలకు ఒక యూనివర్సిటీ పెట్టామని, రెసిడెన్షియల్ క్లాసులు పెడతామని మంత్రి లోకేశ్ చెప్పారు. 2 రోజులు పాటు వారు అంతా పార్టీ కార్యాలయంలోనే ఓరియెంటేషన్ క్లాస్ లో ఉండాలన్న లోకేశ్ ఈ ఒరియేంటేషన్ కి ప్రిన్సిపాల్ సీఎం చంద్రబాబు అని తాము అంతా విద్యార్థులమని స్పష్టం చేశారు. ఎమ్మెల్యేలు, ఎంపీలతో జరిగే మీటింగ్ లు రాజకీయాలకు అతీతమని తెలిపారు. ఫ్యామిలీ కాన్సెప్ట్ లోనే జరుగుతుందని, రాజకీయ ప్రస్తావన లేదని మంత్రి లోకేశ్ చెప్పారు.

# ఇజ్రాయెల్ పర్యటనకు బయలుదేరిన మోదీ- ప్రధాని పిరికితనం ప్రదర్శిస్తున్నారని కాంగ్రెస్ ఎద్దేవా

మొదటి పేజి తరువాయి



స్థిరమైన, సంపన్నమైన భవిష్యత్తు కోసం ఇరు దేశాల ఉమ్మడి దృక్పథాన్ని ముందుకు తీసుకువెళ్తుందని తాను విశ్వసిస్తున్నానని అన్నారు. తన ప్రియమైన స్నేహితుడు నెతన్యాహు ఆహ్వానం మేరకు ఇజ్రాయెల్‌లో పర్యటిస్తున్నానని తెలిపారు. "సైన్స్ అండ్ టెక్నాలజీ, ఆవిష్కరణ, వ్యవసాయం, నీటి నిర్వహణ, రక్షణ, భద్రత, వాణిజ్యం, పెట్టుబడి సహా వివిధ రంగాలలో ఇరు దేశాల మధ్య సహకారాన్ని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుతో చర్చలు జరిపేందుకు ఎదురు చూస్తున్నాను. ప్రాంతీయ, ప్రపంచ అంశాలపై కూడా ఇద్దరు నాయకులం అభిప్రాయాలను పంచుకుంటాం. ఇజ్రాయెల్ పార్లమెంట్‌ను ఉద్దేశించి ప్రసంగించిన తొలి భారత ప్రధానిగా నిలవనున్నాను. దీన్ని గొప్ప గౌరవంగా భావిస్తున్నాను. ఇది ఇజ్రాయెల్, భారత్ మధ్య ఉన్న బలమైన పార్లమెంటరీ, ప్రజాస్వామ్య సంబంధాలను సూచిస్తుంది. ఇరుదేశాల మధ్య స్నేహాన్ని చాలా కాలంగా పెంచుతున్న ప్రవాస భారతీయులతో సంభాషించడానికి ఎదురు చూస్తున్నాను. " అని మోదీ పేర్కొన్నారు.

### మోదీ పర్యటన చరిత్రాత్మకమైనది : ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు

అలాగే భారత ప్రధాని మోదీ తమ దేశంలో రెండు రోజులపాటు పర్యటించనుండడంపై ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు స్పందించారు. మోదీ పర్యటనను చరిత్రాత్మకమైనదిగా అభివర్ణించారు. ఈ పర్యటనలో ఇరుదేశాల భాగస్వామ్యం కొత్త శిఖరాలకు చేరుకుంటుందని పేర్కొన్నారు. అలాగే మోదీని తన ప్రియమైన స్నేహితుడిగా అభివర్ణించారు. "బుధవారం ఉదయం జరిగిన క్యాబినెట్ సమావేశంలో నా ప్రియమైన స్నేహితుడు, భారత ప్రధాని నరేంద్ర మోదీ ఇజ్రాయెల్ పర్యటన గురించి చర్చించాం. ఆవిష్కరణ, భద్రత, ఉమ్మడి వ్యూహాత్మక దృక్పథంలో ఇరుదేశాలు భాగస్వాములు. మోదీ, నేను వ్యక్తిగత స్నేహితులం. మేము తరచుగా ఫోన్‌లో మాట్లాడుకుంటాం. "అని నెతన్యాహు వ్యాఖ్యానించారు.

### మోదీపై కాంగ్రెస్ విమర్శలు

మరోవైపు, మోదీ ఇజ్రాయెల్ పర్యటన వేళ కాంగ్రెస్ పార్టీ ఆయనపై తీవ్ర విమర్శలు చేసింది. ప్రపంచం మొత్తం మోదీ ప్రియమైన స్నేహితుడు, ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహును విమర్శిస్తోందని ఆరోపించింది. కానీ ప్రధాని మోదీ మాత్రం నైతిక పిరికితనం ప్రదర్శిస్తున్నారని మండిపడింది. ఈ మేరకు కాంగ్రెస్ కమ్యూనికేషన్స్ ఇన్‌ఛార్జ్ సెక్రటరీ జైరాం రమేశ్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. "1960 మే 20న అప్పటి భారత ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ గాజాలో పర్యటించారు. అక్కడ యూఎన్ అత్యవసర దళంలోని భారత బృందాన్ని కలిశారు. 1981 నవంబర్ 29న భారత్ పాలస్తీనాకు సంఘీభావంగా ఒక స్మారక తపాలా బిళ్లను విడుదల చేసింది. 1988 నవంబర్ 18న పాలస్తీనాను దేశంగా భారత్ అధికారికంగా గుర్తించింది. అది వేరే యుగం. ఇప్పుడు భారత ప్రధాని మోదీ ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహును నిస్సందేహంగా ఆలింగనం చేసుకుంటున్నారు. నెతన్యాహు గాజాను శిథిలాలుగా, ధూళిగా మార్చారు. ఆక్రమిత వెస్ట్ బ్యాంక్‌లో అక్రమ స్థావరాల విస్తరణకు కుట్ర పన్నుతున్నారు. యావత్ ప్రపంచం తన ప్రియమైన స్నేహితుడు నెతన్యాహును విమర్శిస్తుండగా మోదీ మాత్రం తన నైతిక పిరికితనాన్ని ప్రదర్శిస్తున్నారు." అని జైరాం రమేశ్ పేర్కొన్నారు.

### గాజా మారణహోమాన్ని తన ప్రసంగంలో మోదీ ప్రస్తావించాలి : ప్రియాంక డిమాండ్

అలాగే ప్రధాని నరేంద్ర మోదీ ఇజ్రాయెల్ పర్యటనపై వయనాడ్ ఎంపీ, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా కీలక వ్యాఖ్యలు చేశారు. ఇజ్రాయెల్ పార్లమెంట్‌ను ఉద్దేశిస్తూ మోదీ చేసే ప్రసంగంలో గాజాలో జరిగిన మారణహోమం గురించి ప్రస్తావిస్తారని, అలాగే బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తారని ఆశిస్తున్నామని తెలిపారు. భారత్ ప్రపంచానికి సత్యం, శాంతి, న్యాయం వెలుగును చూపించడం కొనసాగించాలని కోరారు. ఈ మేరకు ప్రియాంక ఎక్స్‌లో పోస్టు పెట్టారు.

# 'పాత నేతలు శాశ్వతంగా ఉండలేరు- కొత్త తరాన్ని ఆహ్వానించాల్సిందే'

మొదటి పేజి తరువాయి

తనను, ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను దిల్లీకి పిలిచారనే వార్తలపై స్పందిస్తూ, తనకు ఎలాంటి కాల్స్ రాలేదని స్పష్టం చేశారు. తన శాఖకు సంబంధించిన పనుల కోసం దిల్లీకి వెళ్లాల్సి ఉందని శివకుమార్ తెలిపారు. మంత్రి సతీశ్ జార్ఖిహోళి సీనియరు నాయకుడని, తనతో కలిసి కార్యాధ్యక్షునిగా సేవలు అందించారని పేర్కొన్నారు. వారానికి ఒకసారైనా తామిద్దరం మాట్లాడుకుంటామన్నారు. పార్టీని మరోసారి అధికారంలోకి తీసుకురావడమే మా నాయకులందరి ఏకైక అజెండా అని చెప్పారు. "నేను దిల్లీకి వెళ్తాను. దాని గురించి కొత్తగా ఏదైనా ఉందా? నేను ఎవరి అనుమతి తీసుకోవాల్సిన అవసరం లేదు. నేను అనేక విద్యా సంస్థలను నిర్వహిస్తున్నా. ఆ విషయాలకు సంబంధించి నేను దిల్లీకి వెళ్తున్నా. హైకమాండ్ నాయకులను కూడా కలుస్తాను. అలాగే రాహుల్ గాంధీ, సోనియా గాంధీను కూడా కలుస్తా. ఇక మల్లికార్జున ఖర్గే ఇక్కడ బెంగళూరులో ఉంటారు. నేను ఆయనను ఇక్కడ కలుస్తాను' అని డీకే తెలిపారు. మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ నేపథ్యంలో, తమకూ అవకాశం కల్పించాలని కోరుతూ తొలిసారి ఎన్నికైన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు సీఎం



సిద్ధరామయ్య, శివకుమార్ సహా పార్టీ అధిష్ఠానానికి లేఖ రాశారు. ఈసారి 38 మందిని కొత్తగా అసెంబ్లీకి పంపడం ద్వారా ప్రజలు యువ నాయకత్వం కోరుకుంటున్నారని, ఆ మేరకు కనీసం నూతనంగా ఎన్నికైన ఐదుగురికి మంత్రి పదవులు ఇవ్వాలని కోరారు. కొత్త ఎమ్మెల్యేల డిమాండ్‌కు పూర్తి మద్దతు ప్రకటించిన శివకుమార్ కేబినెట్‌లోకి కొత్త తరాన్ని ఆహ్వానించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఐదేళ్లూ నేనే సీఎంగా ఉంటా! గతేడాది, నవంబర్ 20తో కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం తన ఐదేళ్ల పదవీకాలంలో సగం పూర్తి చేసుకుంది. దీంతో ముఖ్యమంత్రి పదవీపై గత కొద్దిరోజులుగా టాక్ నడుస్తోంది. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల తర్వాత ముఖ్యమంత్రి పదవిపై కర్ణాటక రాష్ట్ర కాంగ్రెస్ లో తీవ్ర స్థాయిలో చర్చ జరిగింది. సిద్ధరామయ్య, డీకే శివకుమార్‌లు రెండున్నరేళ్ల పాటు పదవిలో కొనసాగేలా అంగీకారానికి వచ్చారని అప్పట్లో వార్తలు వచ్చాయి. అయితే, ఈ ఊహాగానాలను సిద్ధరామయ్య ఖండించారు. ఐదేళ్లూ తానే సీఎంగా ఉంటానని పలుమార్లు స్పష్టం చేశారు. అదే సమయంలో డీకే కూడా ఈ విషయంపై హైకమాండ్ నిర్ణయం తీసుకుంటుందని అనేక సార్లు చెప్పారు.

## అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారుల ఆరోగ్యం, విద్యపై ప్రత్యేకంగా పరిశీలించిన: సర్పంచ్ శివ కుమార్



చిన్న చింతకుంట ఫిబ్రవరి 25 ( వార్త నిర్భయం); చిన్న చింతకుంట మండలం పర్దిపూర్ గ్రామ సర్పంచ్ తెలుగు శివకుమార్ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రమును బుధవారం సందర్శించి పరిశీలించారు.అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు అందుతున్న పోషకాహారం, బోధన విధానం, పరిశుభ్రత ప్రమాణాలు సిబ్బంది సేవలను ఆయన సమగ్రంగా పరిశీలించారు. చిన్నారుల ఆరోగ్యం, భద్రత సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు సమర్ధవంతంగా కొనసాగుతున్నాయా అనే విషయాలను అంగన్‌వాడీ టీచర్ ను అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు అందిస్తున్న పోషకాహారం, ప్రీ-స్కూల్ బోధన విధానం, హాజరు నమోదు, ఆరోగ్యశీ పరిశుభ్రత అంశాల గురించి వివరాలు తెలుసుకున్నారు. సర్పంచ్ వెంట తదితరులున్నారు.

## కోటు.. మెడలో స్టెతస్కోపు.. వెనుక మాత్రం అసలు రంగు

బోధన్ పట్టణం ఫిబ్రవరి 25 వార్త నిర్భయం:బోధన్ పట్టణంలో నకిలీ డాక్టర్లు 'ఎండీ'ల అవతారమెత్తి అమాయక ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. కనీస అర్హతగానీ, స్పెషలైజేషన్ డిగ్రీలుగానీ లేకపోయినా, తాము పెద్ద పెద్ద స్పెషలిస్టులమంటూ బోర్డులు తగిలించుకుని రోగులను నిలువునా ముంచుతున్నారు. తెల్లకోటు వేసి స్టెతస్కోప్ తగిలిస్తే చాలు మేమే మేధావులమని భ్రమింపజేస్తూ, సామాన్యుల జేబులకు చిల్లులు పెడుతున్నారు. క్షేత్రస్థాయిలో పరిస్థితి ఇంత దారుణంగా ఉన్నా, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ (ఐవీసూ) అధికారులు మాత్రం 'మామూళ్ల' మాయలో పడి నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అధికారులు కేవలం నామమాత్రపు తనిఖీలతో సరిపెడుతుండటంతో ఈ దొంగ ఎండీల ఆటలు మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతున్నాయి. ఇప్పటికైనా యంత్రాంగం నిద్రవీడి ఈ నకిలీ వైద్యుల అడ్డాలపై ఉక్కుపాదం మోపకపోతే, అమాయక ప్రజల ప్రాణాలు బలికాక తప్పదని మేధావులు హెచ్చరిస్తున్నారు

## విద్యార్థిని ఆత్మహత్య పాపం ఏం జరిగిందో



బాసర ఫిబ్రవరి 25 వార్త నిర్భయం :తెలంగాణ రాష్ట్రంలోని బాసర ట్రిబుల్ఐటీలో విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. ఇంజినీరింగ్ చదువుతున్న ఆర్.వసంత అనే విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్నట్టు తెలుస్తోంది. మృతురాలిది స్వస్థలం వనపర్తి జిల్లాగా గుర్తించారు. విద్యార్థిని ఆత్మహత్యపై ట్రిపుల్ ఐటీ సిబ్బంది కుటుంబ సభ్యులకు సమాచారమిచ్చినట్లు సమాచారం. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.


## హార్ట్ టాక్ తో డి, వెంకటన్న మృతి.





చిన్న చింతకుంట ఫిబ్రవరి 25 ( వార్త నిర్భయం ); జి.మధుసూదన్ రెడ్డి ఆదేశం మేరకు చిన్నచింతకుంట గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోసీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయ కులు డి.వెంకటన్నకి ఘన నివాళి అర్పించారు. చిన్నచిం తకుంట మండల కేంద్రమునకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు డి వెంకటన్న ఆకాల మర ణానికి చింతిస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్థివ దేహానికి పూల మాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులకు స్థానిక ఎమ్మెల్యే పక్షంగా తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయ కులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన వదువరులను ఆశీర్వదించిన రామిరెడ్డి సర్వోత్తమ రెడ్డి



సూర్యాపేట బ్యూరో ఫిబ్రవరి 25 వార్త నిర్భయం

సూర్యాపేట పట్టణంలోని రవి మహల్ కన్వెన్షన్ హాల్ లో పట్టణానికి చెందిన అనంతుల రాజేశ్వర్ కుమార్తె కందిబండ శ్రీనివాసరావు కుమారుడు వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఎఐసిసి నాయకులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కోతి గోపాల్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి, కొనతం రాజేష్ రెడ్డి, చెంచల మణిలత, శ్రీ దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ళ కరుణాకర్ రెడ్డి , దేవరశెట్టి సదానందం, గుండా వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## అమరచింత 108 అంబులెన్సు ఆకస్మిక తనిఖీ.



అమరచింత ఫిబ్రవరి 25 (వార్త నిర్భయం)

జీవికే ఈఎంఆర్ఐ క్వాలిటీ ఆడిటర్ ఎం పకీరు దాస్ 108 అంబులెన్సు ను ఆకస్మికంగా తనిఖీ చేసారు అంబులెన్సు సేవల గురుంచి మరియు అంబులెన్సు లో అందిస్తున్న సేవల గురుంచి ఆడికి తెలుసుకున్నారు ఎమర్జెన్సీ సమయంలో 108 కి కాల్ వచ్చిన వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని శతగాత్రులను అంబులెన్సు లో ప్రథమ చికిత్స అందిస్తూ త్వరగా హాస్పిటల్ కి చేరావేయాలని తెలిపారు. 108 సిబ్బంది ఎండి అహ్మద్ ఈఎంటి యశోద పాల్గొన్నారు 108 కాల్ వచ్చిన తక్షణమే అందుబాటులో ఉండాలని 108 జిల్లా అధికారి రత్నమయ్య తెలిపారు

# వికలాంగుల సంక్షేమానికి బడ్జెట్ లో అధిక నిధులు కేటాయించాలి.

**వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి వీరబోయిన వెంకన్న డిమాండ్**





సూర్యాపేట బ్యూరో ఫిబ్రవరి 25 వార్త నిర్భయం

సూర్యాపేట కలెక్టరేట్: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్ లో వికలాంగుల సంక్షేమానికి అధిక నిధులు కేటాయించాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్ పి ఆర్ డి ) జిల్లా ప్రధాన కార్యదర్శి వీరబోయిన వెంకన్న డిమాండ్ చేశారు. బుధవారం వికలాంగుల హక్కుల జాతీయ వేదిక పిలుపులో భాగంగా సూర్యాపేట కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వికలాంగులకు పెంచుతామని హామీ ఇచ్చిన పింఛన్ నాలుగు వేల నుండి 6000 కు పెంచాలని కోరారు. వికలాంగు లందరికీ పరికరాలు ఇవ్వాలని కోరారు. 2023వ సంవత్సరము నుండి కొత్త పింఛన్లు పెంచుతారని ఆశతో లక్షలాదిమంది వికలాంగులు ఎదురుచూస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం వికలాంగులను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కొత్తగా పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకునేందుకు లక్షలాదిమంది ఎదురుచూస్తున్న వారికి పెన్షన్ ఇవ్వడం లేదన్నారు. పాత పద్ధతిలో ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని, కొత్తగా తీసుకొచ్చిన విబి జీరామ్ జి బిల్లు అమలు అయితే వికలాంగులు తీవ్ర ఇబ్బందులు పడతారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి గ్రామంలో వికలాంగులకు జాబు కార్డులు ఇవ్వాలన్నారు. జీవో నెంబర్ 34 ను వెంటనే అమలు చేయాలని కోరారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టరేట్ ఏవో సుదర్శన్ రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జాతీయ వికలాంగుల హక్కుల వేదిక (ఎన్ పి ఆర్ డి ) జిల్లా అధ్యక్షులు అర్వపల్లి లింగయ్య, నాయకులు వెలుగు వనిత, వెంపటి వెంకటేశ్వర్లు, బి ఉపేంద్ర, శైలజ, లింగయ్య, నలిని, పుల్లన్న, చిరంజీవి, ఇందిరా, రామ్ కుమార్, సోమయ్య పాల్గొన్నారు.

# నాగర్ కర్నూల్ జిల్లాలోని కుమ్మేర గ్రామంలోని పసికందు హంతకులను కఠినంగా శిక్షించాలి .... లికుంచం చంద్రకాంత్



సూర్యాపేట బ్యూరో ఫిబ్రవరి 25 వార్త నిర్భయం

నాగర్ కర్నూల్ జిల్లా లోని కుమ్మేర గ్రామంలోని శ్రీ మల్లన్న స్వామి జాతర లో జరిగిన పసికందు హత్య నిందితులను కఠినంగా శిక్షించాలని తెలంగాణ జన సమితి లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు కుంచం చంద్రకాంత్ డిమాండ్ చేశారు. ఆధునిక భారతంలో కూడా కుల వివక్షతతో హత్యలు చేయడం దుర్మార్గమని ఆయన అన్నారు. తెలంగాణ జన సమితి లీగల్ సెల్ ఆధ్వర్యంలో ఈ రోజు బుధవారంనాడు స్థానిక కోర్టు చౌరస్తాలో జరిగిన నిరసన ప్రదర్శనలో మాట్లాడుతూ దేవాలయంలో దైవ దర్శనానికి వెళ్లిన వారిని అక్కడున్న అగ్రవర్ణ ఆధిపత్య శక్తులు టికెట్ నేపథంతో పంచాయతీ కాయించి పసికందును కాలితో తన్నడం మూలంగా ఆ పాప మరణించడం చాలా హృదయ విదారకమైన సంఘటనని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో రోజురోజుకు మానవీయ విలువలు పడిపోతున్నాయని అన్నారు ప్రభుత్వం ఇలాంటి సంఘటనలు జరగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని పౌర సమాజం కూడా అప్రమత్తంగా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ధరావత్ విరేష్ కుమార్, సహాయ కార్యదర్శులు కట్టా సుధాకర్ గౌడ్, జవ్వాజి సతీష్, జిల్లా నాయకులు బచ్చలకూరి గోపి రామకృష్ణ, మాతంగి గోపి, కారింగుల త్రినాథ్, మంగు నాయక్, పిట్టల మురళి లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజసేవలో ఎన్జీవోలు ముందుండాలి

**- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**








సూర్యాపేట బ్యూరో ఫిబ్రవరి 25 వార్త నిర్భయం

సమాజసేవలో ప్రతీఒక్కరు ముందుండాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సూచించారు. డాక్టర్స్ ఫర్ యు ఎన్జీవో సహకారంతో హెచ్సిఎల్ ఫౌండేషన్ విరాళంగా ఇచ్చిన అత్యాధునిక వైద్య పరికరాలను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సూర్యాపేటలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనరల్ హాస్పిటల్ కు అత్యాధునిక పరికరాలు అందించిన హెచ్సిఎల్ వారికి కృతజ్ఞతలు తెలుపుతూ వారు డొనేట్ చేసిన అత్యాధునిక వైద్య పరికరాలు ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ పరికరాలు రోగి సంరక్షణ మరియు కార్యాచరణ సామర్థ్యాన్ని బాగా పెంచుతాయని ప్రస్తుత రోజుల్లో ప్రైవేట్ వైద్యశాలలో వైద్యం చేయించుకోలేని పేదవారికి ప్రభుత్వ ఆసుపత్రులలో అత్యధిక వైద్య పరికరాలు సమకూర్చుకోవడం వలన పేదవారికి వైద్యభారం తగ్గుతుందని తెలిపారు. ప్రభుత్వ హాస్పిటల్స్ లో కూడ ప్రైవేటు హాస్పిటల్స్ కు దీటుగా వైద్యం లభిస్తుందనే నమ్మకం ప్రతి పేదవాడికి కలుగుతుందని తెలిపారు. దీనివల్ల సుదూర ప్రాంతాలకు వెళ్లి వైద్యం చేయించుకోలేని పేదలకు ఎంతగానో ఉపయోగపడతాయని. హెచ్సిఎల్ వారి ఆలోచన వెనుకబడిన ప్రాంతాలలో ఆరోగ్య సంరక్షణ పట్ల నిబద్ధతను మరియు ప్రజారోగ్య మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడానికి ఉపయోగపడతాయని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య కళాశాల అదనపు డి ఎం ఈ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. జయలత, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి అదనపు డి ఎం ఈ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ పి. శ్రావణ్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటరమణ హెచ్ సి ఎల్ ఫౌండేషన్ అసోసియేట్ డైరెక్టర్ సీమి సూరి,డాక్టర్ చేతన తీర్థహళ్లి, డాక్టర్ ప్రవీణ్ కుమార్ గుప్తా పాల్గొన్నారు.

# కలిసి రావడానికి ఇంత మొహమాటం అయితే ఈ పోరాటంజీవితం ఎలా

**- 58వ రోజు సంఘీభావం తెలిపిన లింగాల మండలం రైతులు**





ఏదుల ఫిబ్రవరి 25 (వార్త నిర్భయం ) ఏదుల మండల కేంద్రంలో జరుగుతున్న రైతులు యొక్క ఆవేదనలు పోరాటం ఆగుతది అనుకోవడం పొరపాటే 58 వ రోజు కు సంఘీభావంగా లింగాల మండలం రైతులు కూర్చున్నారు.పొరపాటు పెద్దమ్మ బిడ్డతే సర్దుబాటు చిన్నమ్మ బిడ్డతది ఈ లోకంలో మరి మీరు చేస్తున్న పొరపాట్లు మేము సర్దుబాట్లు చేస్తే తప్పేంటి. అది మానవ సహజం మానవ నైజం కూడా.కలిసిరావడానికే ఇంత మొహమాటమైతే జీవితం చాలా ఇరకాటంలో పడుతుంది రాజకీయం అసలే సూట్ కాదు. మిత్రులారా, ప్రేక్షకులారాఆ లోచించండి గ్రూప్ లో ఇన్ని విభాగాల వారీగా వ్యక్తులు ఉన్నారు. పొద్దున్నే ముసలమ్మ మాట్లాడింది ఆ తర్వాత లింగాల మండలం రైతులు సంఘీభావం గా వచ్చి నారు మరి మీకు సిగ్గెందుకు.పొరపాటు, సర్దుబాటు, వెనుకబాటు ఈ మూడు బాటలో ఏది మీ బాట.వెనుక బాటు ఎందుకు సర్దుబాటు చేసుకోలేని జీవితం మానవ జీవితం అసలే కాదు దానికి నేను అస్సలు ఒప్పుకోను.జై జవాను జై కిసాన్.

# అభివృద్ధికి అడ్డంకులు సృష్టించొద్దు

**రైతుల సంక్షేమం కోసమే గోదాం నిర్మాణానికి స్థలం ఎంపిక**

**ఎండిన చెట్ల తొలగింపుపై వివాదం చేయడం సరికాదు**

**బీసీ సర్పంచ్ అయినందుకే నాపై ఆరోపణలు**

**జినుగారాళ్ల సర్పంచ్ కుమ్మరి నాగమ్మ సాయులు**



దేవరకద్ర ఫిబ్రవరి 25 వార్త నిర్భయం : - గ్రామ అభివృద్ధికి అడ్డంకులు సృష్టించొద్దని జీనుగారాల గ్రామ సర్పంచ్ కుమ్మరి నాగమ్మ సాయులు తెలిపారు. దేవరకద్ర మండల పరిధిలోని జీనుగారాల గ్రామంలో అభివృద్ధి పనుల కోసం చేపట్టిన పనులపై వస్తున్న ఆరోపణలను గ్రామ సర్పంచ్ కుమ్మరి నాగమ్మ తీవ్రంగా ఖండించారు. బిసి సర్పంచ్ లు ఉండి అభివృద్ధి పనులు చేపడితే గత ప్రభుత్వంలో మేము పనులు చేపట్టలేదని ప్రజలు ఎక్కడ చీకొడతారని ఉద్దేశంతోనే ఆరోపణలు చేస్తూ బీసీలను ఎలాగైనా అనగదొక్కాలని ఉద్దేశంతోనే అగ్రవర్ణాల అహంకారం చూపిస్తున్నారని విమర్శించారు. దేవరకద్ర నియోజకవర్గంలో ఎమ్మెల్యే జిఎంఆర్ గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం బాగుంటుందని ఉద్దేశంతో గ్రామాలలో ప్రజలకు కావలసిన అభివృద్ధి పనులు ప్రభుత్వం నుంచి అనుమతులు తీసుకొచ్చి అభివృద్ధి పనులు చేపడుతుంటే అడ్డుకోవాలని గ్రామంలోని కొంతమంది అగ్రవర్ణాల కుటుంబాలు ఓర్వలేక కుట్ర పూరితంగా కక్ష కట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నారని సర్పంచ్ కుమ్మరి నాగమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రజల సంక్షేమం కోసం గ్రామాలు అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో గ్రామలకు సహకారం అందించి గ్రామాభివృద్ధికి ప్రజల సంక్షేమానికి చేదోడు బాదోడుగా నిలవాలని నిరంతరం ప్రజల సంక్షేమం కోసం పనిచేసే నాయకుడు మాకు దొరకడం అదృష్టంగా భావిస్తుంటే కొంతమంది కుట్రలు పన్నుతూ అభివృద్ధి పనులను అడ్డుకునేందుకు అడ్డం వేస్తున్నారని ఆరోపించారు. గ్రామంలోని రైతులు పండించిన ధాన్యాన్ని నిల్వ ఉంచుకునేందుకు సరైన గోదాం లేక గ్రామంలోని రైతులు సంవత్సరాలుగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో ఎమ్మెల్యే జిఎంఆర్ కృషితో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం (ఎన్ఆర్ఈజీఎస్) నిధులతో గోదాం భవనం మంజూరు చేయించామని పేర్కొన్నారు.ఎమ్మెల్యే జిఎంఆర్ సంబంధిత అధికారులతో సంప్రదించి మండలానికి మంజూరైన భవనాన్ని జీనుగారాల గ్రామానికి తీసుకువచ్చినట్లు సర్పంచ్ వెల్లడించారు. గ్రామంలోని రైతులందరికీ అనువుగా ఉండేలా ప్రధాన రహదారి సమీపంలో ప్రభుత్వ ఖాళీ స్థలంలో నిర్మాణం చేపట్టాలని నిర్ణయించామని అన్నారు. అభివృద్ధి పనులలో భాగంగా రాకపోకలకు అడ్డుగా ఉన్న ప్రకృతి వనం పక్కన ఉన్న కొన్ని ఎండిపోయిన చెట్లు, మొక్కలను మాత్రమే తొలగించామని సర్పంచ్ నాగమ్మ స్పష్టం చేశారు. దీనిని కొంతమంది రెడ్డి వర్గీయులు వక్రీకరించి తాను ప్రకృతి వనాన్ని ధ్వంసం చేశానని రాజకీయంగా విమర్శలు చేయడం బాధాకరమన్నారు. ప్రభుత్వంతో గోదాం నిర్మాణం మంజూరు కోసం ఎమ్మెల్యే, సర్పంచ్ చేసిన కృషిని గుర్తించకుండా అభివృద్ధి పనులకు అడ్డుపడటం మంచిది కాదన్నారు. గ్రామాభివృద్ధి కోసం రాజకీయాలకు అతీతంగా సహకరించాలని అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## పోగొట్టుకున్న సెల్ ఫోన్ అప్పగించిన దేవరకద్ర పోలీసులు



దేవరకద్ర ఫిబ్రవరి 25 వార్త నిర్భయం : - పోగొట్టుకున్న సెల్ ఫోన్ అప్పగించిన దేవరకద్ర పోలీసులు దేవరకద్ర మండల పరిధిలోని జీనుగురాల గ్రామానికి చెందినబంద్రవల్లి ఆంజనేయులు 25 తేదీ మే 2025న జినుగురాళ్ల గ్రామం నుండి దేవరకద్ర మండల కేంద్రానికి రావడం జరిగింది. రాత్రి సమయంలో నేను దేవరకద్ర నుండి మా సొంత గ్రామం వెళుతుండగా పోను పోగొట్టుక పోయింది.ఈ విషయంపై దేవరకద్ర పోలీసు వారికి ఫిర్యాదు చేయగా, పోలీసులు సిఈఐఆర్ పోర్టల్ లో ఎంట్రీ చేసి నా యొక్క ఫోను ను బుధవారం పోలీసు వారు వెతికి నాకు అప్పగించారు.

## కోయిల్ సాగర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ




దేవరకద్ర ఫిబ్రవరి 25 వార్త నిర్భయం : -

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ దేవరకద్ర మండల పరిధిలోని కోయిల్ సాగర్ గ్రామంలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. బుధవారం మండల పరిధిలోని కోయిల్ సాగర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులే ఉపాధ్యాయులై స్వపరిపాలన దినోత్సవాన్నీ ఘనంగా నిర్వహించారు. కాంప్లెక్స్ హెచ్ఎంగా మనోజ్, హెచ్ఎం గా అపర్ణ, టీచర్స్ గా సహస్ర,జోయ, సంగీత, రాము, వర్షి, హరీష్, మనోజ్ఞ, అశ్విత, అనిల్, క్రాంతి వైష్ణవి, టీచర్స్ గా విధులు నిర్వహించారు. హెచ్ఎం రమేష్ పాఠశాలను సందర్శించి చిన్నారులను అభినందించారు. ఇట్టి కార్యక్రమం పాఠశాల హెచ్ఎం ఎం మల్లిక, పాఠశాల ఉపాధ్యాయలు మాలతి, అరుణ, లక్ష్మమ్మ, సుదర్శన్, బృందం పాల్గొని స్వయం పరిపాలన దినోత్సవంకు ఉన్న ప్రాధాన్యతను విద్యార్థులకు ఆహ్వాన కల్పించారు.


## కళ్ళు డిపో యజమాని వల్ల పొలానికి నీళ్లు కట్టలేక పోతున్నాను





ఎడపల్లి ఫిబ్రవరి 25 వార్త నిర్భయం: పోచారంలో కళ్ళు బట్టి నడుపుతున్న మల్లికార్జున్ గౌడ్ మరియు వారి యొక్క సిబ్బంది చెరువు నుండి వచ్చే ప్రధాన కాలువలో గాజు పెంకులు సీసాలు వేయడం వల్ల పక్కనున్న కట్టశాస్మి పొలానికి నీళ్లు కట్టడానికి ఇబ్బందికరంగా మారింది నీళ్లలో గాజు పెంకులు ఉండడం వల్ల ఎక్కడ గాయం అవుతుందోనని పొలానికి నీళ్లు పెట్టడం కూడా కష్టమవుతుంది, మల్లికార్జున్ గౌడ్ మరియు వాళ్ళ సిబ్బంది కాలువలో సీసా పెంకులు వేస్తున్నారని వీడిసి అధ్యక్షులు బజనోళ్ల గంగారం మరియు లక్ష్మీనారాయణ గారికి ఇప్పటికి రెండు సార్లు చెప్పడం జరిగింది అయినా మల్లికార్జున్ గౌడ్ యొక్క ప్రవర్తన మారకపోవడం చాలా సిగ్గుచేటు ఊరిలో ఉండే రాజు గౌడ్ కూడా ఈ విషయం చెప్పడం జరిగింది . ఈ విషయమై నేను మల్లికార్జున గౌడ్ కు చెప్పి ఆ సీసాలను మరియు గాజు పెంకులను తీయిస్తానని చెప్పారు కానీ ఇప్పటివరకు తీయించకపోవడం సిగ్గుచేటు అని పొలం యజమాని కట్ట షష్మి తెలిపారు వార్త నిర్భయం ప్రతినిధికి తన కష్టాన్ని చెప్పుకొని కన్నీటి పర్యంతమయ్యారు, ఇప్పటికైనా ఈ సమస్యకు పరిష్కారం దొరికేనా అని రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ప్రతి రైతుకు ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరి ఏఈఓ అనిల్



దేవరకద్ర ఫిబ్రవరి 25 వార్త నిర్భయం : - దేవరకద్ర నియోజకవర్గంలోని బండర్ పల్లి గ్రామంలో బుధవారం ఏ ఈ ఓ అనిల్ రెడ్డి ఫార్మర్ రిజిస్ట్రీ పై అవగాహన కల్పిస్తు ప్రతి తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోవాలని సూచించారు. వచ్చిన ప్రతి రైతుకు ఫార్మా రిజిస్ట్రీ చేశారు. బండర్ పల్లి గ్రామంలో ఇంకా దాదాపు 60 మంది పైగా ఫార్మా రిజిస్ట్రీ నమోదు చేయించుకోవాల్సి ఉందన్నారు. ప్రతి రైతు తప్పనిసరిగా ఫార్మ రిజిస్ట్రీ చేయించుకోవాలన్నారు. రిజిస్టర్ చేయించుకుంటేనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వంల నుంచి రైతులకు రావలసిన సబ్సిడీలు, వ్యవసాయ సంబంధించిన ఫర్టిలైజర్స్ అందించేందుకు వీలుంటుంది అన్నారు. ఈ నెల 28వ తరీఖు లోపల సంబంధిత గ్రామ విస్తరణ అధికారి లేదా మీసేవ కేంద్రాలలో నమోదు చేసుకోవాలని తెలిపారు.

## దోమల నివారణకు చర్యలు తీసుకున్న మున్సిపల్ యంత్రాంగం



బోధన్ ఫిబ్రవరి 25 వార్త నిర్భయం:పట్టణ ప్రజల ఆరోగ్య రక్షణే ధ్యేయంగా మున్సిపల్ యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టింది. బుధవారం ఆచన్‌పల్లి 1వ వార్డులో పెరుగుతున్న దోమల బెడదను అరికట్టేందుకు మున్సిపల్ చైర్‌పర్సన్ తూము పద్మ శరత్ రెడ్డి, కమిషనర్ జాదవ్ కృష్ణ, కౌన్సిలర్ లక్ష్మీ శ్రీరామ్మూర్తి ఆధ్వర్యంలో మాలాతీయన్ ద్రావణాన్ని ముమ్మరంగా పిచికారీ చేయించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పట్టణవ్యాప్తంగా పారిశుధ్య పనులపై ప్రత్యేక దృష్టి సారించామని, ప్రజలు కూడా తమ ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు వహించి మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులతో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొని పనులను పర్యవేక్షించారు.

# మెడికల్ 'స్టైఫండ్' దగా! విద్యార్థికి రావాల్సిన రూ.10.8 లక్షల సొమ్మును కాలేజీ యాజమాన్యం అక్రమంగా వాడుకుంది.

-టి.నాగరాజు 94900 98292

హైదరాబాద్ ఫిబ్రవరి 25 (వార్త నిర్భయం)తెలంగాణలోని ప్రయివేటు మెడికల్ కళాశాలలు నేడు విద్యా సంస్థలుగా కాకుండా, విద్యార్థుల శ్రమను పిండుకునే కార్పొరేట్ కంపెనీలుగా మారిపోయాయి. ముఖ్యంగా హౌస్‌సర్జన్లు (ఎంబిబిఎస్ ఇంటర్న్లు), పీజీ విద్యార్థులకు చెల్లించాల్సిన స్టైఫండ్ విషయంలో యాజమాన్యాలు అనుసరిస్తున్న తీరు అత్యంత క్రూరంగా ఉంది. నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసి) నిబంధనల ప్రకారం, ప్రతి నెలా నిర్ణీత తేదీలోపు విద్యార్థుల బ్యాంకు ఖాతాల్లో స్టైఫండ్ జమకావాలి. కానీ, రాష్ట్రంలోని మెజారిటీ ప్రయివేటు కళాశాలల్లో ఆరు నెలల నుంచి ఏడాది వరకు బకాయిలు ఉంటున్నాయి. అసలు స్టైఫండ్ అనేది విద్యార్థులకు ఇచ్చే దానం కాదు, అది వారు ఆస్పత్రిలో చేసే అలుపెరగని సేవకు దక్కాల్సిన కనీస వేతనం. వీరు ఆస్పత్రిలో 24 గంటల ఆన్-కాల్ డ్యూటీలు, ఎమర్జెన్సీ వార్డుల్లో తీవ్రఒత్తిడి, ప్రసవాలు, ఆపరేషన్లలో సహాయం, ఇలా అన్నింట్లోనూ వీరే కీలకంగా ఉంటున్నారు. ఇంత శ్రమ చేస్తున్న వారిని శ్రమను యాజమాన్యాలు దోచుకుంటున్నాయి. వారికి జీతాల దగ్గరకు వచ్చేసరికి మాత్రం ఆర్థిక కష్టాల సాకులు చెబుతున్నాయి.ఈ స్టైఫండ్ దగా వెనుక అనేక దందాలు నడుస్తున్నాయి. అనేక కళాశాలలు ఎన్.ఎం.సి తనిఖీల సమయంలో మాత్రం రికార్డుల్లో విద్యార్థులకు పూర్తిస్థాయిలో స్టైఫండ్ ఇస్తున్నట్లు చూపిస్తున్నాయి. ఇందుకోసం విద్యార్థులతో బలవంతంగా ఖాళీ చెక్కులపై సంతకాలు తీసుకోవడం లేదా వారి ఏటీఎం కార్డులను యాజమాన్యాలే దగ్గర పెట్టుకోవడం వంటి విస్తుగొలిపే నిజాలు వెలుగులోకి వచ్చాయి.నేషనల్ మెడికల్ కమిషన్ సెక్షన్ 13 కింద స్పష్టమైన నిబంధనలు ఉన్నప్పటికీ, కళాశాలలు విద్యార్థుల ఏటీఎం కార్డులను తమ వద్దే ఉంచుకోవడం లేదా బలవంతంగా సంతకాలు తీసుకోవడం వంటి క్రిమినల్ చర్యలకు పాల్పడుతున్నాయి. బ్యాంకు ఖాతాలోకి నగదు జమయిన వెంటనే, విద్యార్థులను వెంటబెట్టుకుని వెళ్లి బ్యాంకులో నగదు విత్‌డ్రా చేయించి, తిరిగి కళాశాల కౌంటర్‌లో కట్టించుకుంటున్నాయి. దీన్ని ప్రశ్నించిన విద్యార్థులపై 'అకడమిక్ టెర్రరిజం' ప్రయోగిస్తున్నాయి. ఇంటర్నల్ మార్కులు తగ్గించడం, అటెండెన్స్ లేదని పరీక్షలకు కూర్చోనివ్వ కపోవడం, చివరికి సర్టిఫికెట్లు ఆపేస్తామని బెదిరించడం వంటి చర్యల ద్వారా విద్యార్థుల గొంతు నొక్కుతున్నాయి. కరీంనగర్‌లోని చల్మెడ ఆనందరావు ఇన్‌స్టిట్యూట్‌లో జరిగిన నిరసన సమయంలో, గత 18 నెలలుగా స్టైఫండ్ ఇవ్వలేదని విద్యార్థులు ఆరోపించారు. ఒక విద్యార్థికి నెలకు రూ.60 వేల చొప్పున లెక్కిస్తే, 18 నెలలకుగానూ ఒక్కో విద్యార్థికి రావాల్సిన రూ.10.8 లక్షల సొమ్మును కాలేజీ యాజమాన్యం అక్రమంగా వాడుకుంది. మరోవైపు, ప్రభుత్వం ప్రయివేటు కాలేజీల్లో ఫీజులను భారీగా పెంచడానికి అనుమతులు ఇస్తోంది. అదే స్థాయిలో విద్యార్థుల హక్కులను కాపాడటంలో విఫలమవుతోంది.తెలంగాణ ప్రభుత్వం 2025 జూన్ 28న జిఓ 90ద్వారా వైద్యవిద్యార్థులు స్టైఫండ్ 15 శాతం పెంచుతూ విడుదల చేసింది. దీని ప్రకారం హౌస్‌సర్జన్లుకు రూ.29,792, పి.జి.మొదటి సంవత్సరం విద్యార్థులకు 67,032 చెల్లించాలి. కానీ, ఉత్తర్వులు అమలు చేయడం లేదు. పైగా ఇచ్చే స్టైఫండ్‌లో పూర్తిగా ఇవ్వడం లేదు. ఈ మెడికల్ కళాశాలలపై ఎన్నో ఫిర్యాదులొచ్చినా, వైద్యారోగ్య శాఖ, కాళోజీ హెల్త్ యూనివర్శిటీ గానీ కఠిన చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. రాష్ట్ర వైద్య విశ్వవిద్యాలయం కూడా కేవలం నోటీసులతోనే సరిపెడుతోంది తప్ప, గుర్తింపు రద్దు వంటి గట్టి హెచ్చరికలు చేయడం లేదు.తెలంగాణలో ప్రస్తుతం 27కు పైగా ప్రయివేటు మెడికల్ కళాశాలలు ఉండగా, అందులో దాదాపు 15 కళాశాలలపై స్టైఫండ్ ఎగవేత ఆరోపణలు తీవ్రంగా ఉన్నాయి. నేషనల్ మెడికల్ కమిషన్ 2024-25 నివేదిక ప్రకారం, రాష్ట్రంలోని 70శాతం ప్రయివేటు కాలేజీలు విద్యార్థులకు పూర్తిస్థాయి స్టైఫండ్ చెల్లించడం లేదు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం హౌస్ సర్జన్లకు



నెలవారీ రూ.29,792 చెల్లించాల్సి ఉండగా, చాలా కాలేజీలు కేవలం రూ.5వేల నుండి పదివేల వరకు మాత్రమే ఇస్తున్నాయి. అంటే, ప్రతి విద్యార్థి నుండి యాజమాన్యాలు నెలకు సగటున రూ.20వేల నుండి 25వేల వరకు అక్రమంగా మిగుల్చుకుంటున్నాయి. ఒక కాలేజీలో 150 మంది హౌస్‌సర్జన్లు ఉన్నారనుకుంటే, కేవలం వారి నుండే యాజమాన్యం నెలకు రూ.30 లక్షల నుంచి రూ.37ఒక విద్యార్థి తన చదువు కోసం లక్షల రూపాయలు అప్పు చేసి, కనీసం తన ఖర్చులకైనా స్టైఫండ్ వస్తుందని ఆశిస్తే, ఆ ఆశను ఈ యాజమాన్యాలు చిదిమేస్తున్నాయి.ఈ దోపిడీ కేవలం ఆర్థికపరమైనది మాత్రమే కాదు, ఇది ఒక మానసిక వేధింపు. సమాజానికి ప్రాణదాతలుగా నిలవాల్సిన వైద్యులను, తమ వృత్తి జీవితం ప్రారంభంలోనే ఇలాంటి అవినీతి కూపంలోకి నెట్టడం దేశ భవిష్యత్తుకే ప్రమాదకరం. ఇప్పటికైనా ప్రభుత్వం జోక్యం చేసుకుని, ప్రతి ప్రయివేటు కళాశాల స్టైఫండ్ చెల్లింపులను పర్యవేక్షించేందుకు ఒక ప్రత్యేక అథారిటీని నియమించాలి. చెల్లింపుల్లో జాప్యం జరిగితే ఆయా కాలేజీలపై భారీ జరిమానాలు విధించాలి. అలాగే ప్రతి విద్యార్థికి బయోమెట్రిక్ హాజరుతో పాటు, వారి బ్యాంక్ ఖాతాలను నేరుగా ప్రభుత్వ పోర్టల్‌కు అనుసంధానించడం ద్వారానే ఈ శ్రమ దోపిడీకి అడ్డుకట్ట వేయడం సాధ్యమవుతుంది.

# ఇంటర్ పరీక్షలో సంస్కృతం కి బదులు హిందీ ప్రశ్న పత్రం..

**ప్రశ్నార్థకంలో విద్యార్థి భవితవ్యం.**

**కన్ఫ్యూజన్ లో పరీక్ష రాసిన విద్యార్థి.**

**పరీక్ష ముగిసిన తరువాత అసలు విషయం వెలుగులోకి..!**

**చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్ మెంట్ ఆఫీసర్ కి షోకాజ్ నోటీసులు**

జడ్చర్ల ఫిబ్రవరి 25 (వార్త నిర్భయం)

జడ్చర్ల ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలో అధికారుల నిర్లక్ష్యంతో ఓ విద్యార్థి భవితవ్యం ప్రశ్నార్థకంగా మారింది. బుధవారం ప్రారంభమైన ఇంటర్మీడియట్ తొలి పరీక్ష జడ్చర్ల పట్టణంలోని శ్రీచైతన్య కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రంలో ఓ విద్యార్థికి సంస్కృతం సబ్జెక్ట్ కి సంబంధించిన ప్రశ్న పత్రానికి బదులుగా హిందీ సబ్జెక్ట్ కి సంబంధించిన ప్రశ్న పత్రం అందించడంతో విద్యార్థి హిందీ ప్రశ్న పత్రంతోనే పరీక్ష రాశాడు. పరీక్ష పూర్తయిన తరువాత సిబ్బంది నిర్లక్ష్యంతో జరిగిన పొరపాటు బయటికి పొక్కింది. జడ్చర్ల పట్టణంలోని విశ్వవికస్ జూనియర్ కళాశాలలో ఎంపీసీ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి మనిధీప్ లాంగ్వేజ్ లో తాను సంస్కృతం భాషను ఎన్నుకున్నాడు. ఆ భాషకు అనుగుణంగానే పరీక్షకు సన్నద్ధమై పరీక్షా కేంద్రానికి వచ్చాడు. పరీక్షా కేంద్రంలో ఎంతో అలర్ట్ గా ఉండాల్సిన చీఫ్ సూపర్డెంట్ ఆఫీసర్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ ల నిర్లక్ష్యం పర్యవేక్షణ లోపంతో అవగాహన లేని ఇన్విజిలేటర్ సదరు విద్యార్థికి సంస్కృతం సబ్జెక్టు ప్రశ్నాపత్రం కు బదులుగా హిందీ సబ్జెక్ట్ ప్రశ్న పత్రాన్ని అందించారు.పరీక్ష త్వరగా రాయాలని ఆత్రుతలో ఉన్న విద్యార్థిసంస్కృతం పరీక్ష పత్రం కూడా హిందీలో ఇచ్చారేమోఅని అందులో ఉన్న క్వశ్చన్ లు తనకు అర్థం కాకపోగా..తను చదువుకున్న జవాబులను సంస్కృతంలో ఓ.ఎంఆర్‌షీట్ లో రాసి ఇచ్చాడు. కానీ ఏ ప్రశ్న వచ్చిందో ఎంఆన్సర్స్ రాశాడో తనకే తెలియదు. పరీక్షా కేంద్రంలోనిరంతరం పరీక్షలను పర్యవేక్షించాల్సిన పరీక్ష కేంద్ర చీఫ్‌సూపరింటెండెంట్ ఆఫీసర్ అరుణ డిపార్ట్మెంటల్ ఆఫీసర్‌పర్య వేక్షణ లేకపోవడం ఇన్విజిలెటర్ అవగాహ నరాహిత్యం తో విద్యార్థి ని బలి చేశారు. ఈ విషయం పైవిద్యార్థి తండ్రి పరీక్షా కేంద్రం వద్దకు వెళ్లి చీఫ్‌సూపర్డెంట్ ఆఫీసర్ డిపార్ట్మెంటల్ ఆఫీసర్ ఇన్విజిలేటర్ ను నిలదీశారు. మీ నిర్లక్ష్యం వల్ల తమ కుమార్ నిభవితవ్యం ప్రశ్నార్థకంగా



మార్చారని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ విషయాన్ని తాము పరీక్ష సమయంలోనేగమనించి ఎవరికైనా పరీక్ష పేపర్ రాలేదా అలా ఉంటేచెప్పండి అని అడిగామని అయినా కూడా విద్యార్థిఅడగలేదని పరీక్ష కేంద్ర చీఫ్ సూపర్డెంట్ అరుణతెలి పారు. ఇన్విజిలేటర్ అవగాహన రాహిత్యంతోనే ఈపొరపాటు జరిగిందని ఈ ఘటనను డీఐఈవో కు తెలియజేశామని ఘటనపై చీఫ్ సూపర్డెంట్ అరుణ ఆఫీసర్ కి సోకాజ్ న్యూట్రిషన్ జారీ చేశామని ఈ ఘటనపై విచారణ జరుగుతామని ఇంటర్ బోర్డు అధికారులు తెలిపారు తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో జర్నలిస్టుల భేటీ.

**అక్రెడిటేషన్ జీవోను సవరించాలని వినతిలి**

**సానుకూలంగా స్పందించిన మంత్రి**

హైదరాబాద్ ఫిబ్రవరి 25. (వార్త నిర్భయం)

హైదరాబాద్: జర్నలిస్టుల సంక్షేమం, వృత్తి గౌరవం పరిరక్షణ ప్రభుత్వ బాధ్యతని సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మినిస్టర్ క్వార్టర్స్ లో ఇండిపెండెంట్, డిజిటల్ మీడియా జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు మంత్రితో సమావేశమయ్యారు . అక్రెడిటేషన్‌కు సంబంధించిన ప్రస్తుత ప్రభుత్వ ఉత్తర్వు (జీవో)లో మార్పులు చేయాలని కోరుతూ వినతిపత్రాన్ని సమర్పించారు.డిజిటల్ మీడియా విస్తరణ నేపథ్యంలో అక్రెడిటేషన్ నిబంధనలను కాలానుగుణంగా సవరించాల్సిన అవసరం ఉందని వారు మంత్రికి వివరించారు. ప్రత్యేకించి ఇండిపెండెంట్ జర్నలిస్టులు, డిజిటల్ న్యూస్ ప్లాట్‌ఫార్మ్‌లలో పనిచేస్తున్న జర్నలిస్టులకు సరైన గుర్తింపు కల్పించేలా మార్గదర్శకాలను రూపుదిద్దాలని కోరారు. సానుకూలంగా స్పందించిన మంత్రి.. జర్నలిస్టుల అభ్యర్థనలను పరిగణనలోకి తీసుకోవాలని ఐ అండ్ పీఆర్ ప్రత్యేక కమిషనర్ ప్రియాంకను ఆదేశించారు. ఈ సమావేశంలో తెలంగాణ డిజిటల్ మీడియా జర్నలిస్టుల అసోసియేషన్ నాయకులు స్వామి ముద్దం, సిద్దగౌని సుదర్శన్, మేకల కృష్ణ, ఎక్కులూరి నాగార్జున్ రెడ్డి,ఈ.శ్రీనివాస్ రావు, ప్రభాకర్ సౌదాల, అమర్, ఓయూ శ్రీనివాస్, హైదరాబాద్



ప్రెస్ క్లబ్ ఈసీ మెంబర్ అశోక్ దయ్యాల తదితరులు పాల్గొన్నారు. అక్రెడిటేషన్ జీవో సవరణకు ప్రభుత్వం ముందడుగు వేస్తుందనే ఆశాభావాన్ని జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు వ్యక్తం చేశారు.

# అగ్రకుల పెత్తందారులపై కేసు నమోదు చేయాలి.

**నిర్లక్ష్యంగా వ్యవహరించిన సిఐ,ఎస్ఐలను సస్పెండ్ చేయాలి.**

**కుమ్మర ఘటనపై సిపిఎం పార్టీ ఆందోళన..**

**సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ,**

హైదరాబాద్ ఫిబ్రవరి 25 (వార్త నిర్భయం)

కుమ్మెర జాతరలో(నాగర్ కర్నూల్ జిల్లా)రజకులు, దళితులపై పాశవికంగా దాడి చేసి రెండు నెలల పసికందును హత్య చేసిన అగ్రకుల పెత్తందారులపై హత్యా కేసు, అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించిన సిఐ,ఎస్ఐలను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు)పార్టీ ఆధ్వర్యంలో ఆర్ టీ పీ క్రాస్ రోడ్ లో హైదరాబాద్ సెంట్రల్ కమిటీ కార్యదర్శి ఎం వెంకటేష్ అధ్యక్షతన జరిగిన నిరసన కార్యక్రమంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి, టీ సాగర్, మల్లు లక్ష్మి, బండారు రవికుమార్,ఎం డి అబ్బాస్,రాష్ట్ర కమిటీ సభ్యులు డి జీ నరసింహ రావు, స్కైలాబ్ బాబు, ఫైళ్ల ఆశయ్య, ఆర్ శ్రీరాం నాయక్,అరుణ జ్యోతి, హైదరాబాద్ నాయకులు దశరథ్,మహేందర్ తదితరులు పాల్గొన్నారు.అనంతరం సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి, టీ




సాగర్, రాష్ట్ర కమిటీ సభ్యులు డి జీ నరసింహ రావు, స్కైలాబ్ బాబు, ఫైళ్ల ఆశయ్య, ఆర్ శ్రీరాం నాయక్ లు రాష్ట్ర డిజిపి బి శివధర్ రెడ్డి గారిని కలిసి మెమొరాండం సమర్పించారు.

# అక్రమ ఇసుక రవాణా పెద్ద రాజమూరులో ఇసుక డంపు సీజ్

**మైనింగ్, రెవెన్యూ, పోలీస్ అధికారులు**

దేవరకద్ర ఫిబ్రవరి 25 వార్త నిర్భయం : - దేవరకద్ర మండల పరిధిలోని పెద్దరాజమూర్ గ్రామం సమీపంలోని ఊక చెట్టు వాగులో అక్రమంగా ఇసుక రవాణా జరుగుతున్నట్లు సమాచారం అందుకున్న మైనింగ్, రెవెన్యూ, పోలీసు అధికారులు అక్కడ చేరుకొని పరిశీలించగా అధికారుల సమాచారం ముందస్తుగా మాఫియాకు సమాచారం అందుకున్నరు. అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ఇసుక మాఫియా అక్కడి నుంచి తప్పించుకొని పోయారని అక్కడ డంపు చేసిన దాదాపు మూడు ట్రాక్టర్ల పైగా ఇసుకను మైనింగ్, రెవెన్యూ, పోలీస్ అధికారులు సీజ్ చేసినట్లు అధికారులు తెలిపారు.

